AP 1PG 28 05 2025 wednesday qxp_Layout 1 28-05-2025 06:23 AM Page 2



## రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలి -బిజెపి మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్



యాడికి, మే 27 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీ భద్రావతి భావనారాయణ ఋషి స్వామి వారికి బిజెపి మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం వైశాఖ అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తొలకరి వర్షాలు కురవడంతో రైతులలో చిగురించిన ఆశలు సఫలీకృతం కావాలని ఆకాంక్షిస్తూ, వర్షాలు బాగా కురిసి సకాలంలో నదులు కాలువలు పారుతూ పంట పొలాలు పచ్చగా ఉండి రైతాంగం కళకళలాడుతు రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ స్వామి ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జానపాటి గురుమూర్తి స్వామి, వైస్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాసులు, కుంటుమల్ల ఫణి బాబు, లింగంపల్లి నాగరంగయ్య, పోకూరు జయప్రసాద్ చిట్టి, కుమార్, చెన్నమయ్య వద్ది నాగార్జున తదితర భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విశేష పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ



ఆత్మకూరు, మే 27 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం రోజున పాలాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ,ఆకుపూజ ,అర్చన, పల్లకి సేవ,మహానైవేద్యం , మహామంగళహ- ారతి నిర్వహించడమైనది భక్తులు స్వామివారి అభిషేకం నందు పాల్గొన్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు తెలియజేశారు.

## ఆయా మండలాలలో భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి .



పుట్టపర్తి, మే 27 (అనంత ప్రభ)

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు సంబంధిత అధికారులు కలెక్టర్ కార్యాలయానికి నివేదికల అందజేయాలని ఆదేశించారు ఎన్ హెచ్ 342:ప్యాకేజీ బుక్క

పట్నం మండలం బుచ్చైగారిపల్లి భూ సేకరణకు సంబంధించిన పనులపై సమీక్షించారు. ముదిగుబ్బ మండలం దొరిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్యాకేజీ 2:పుట్టపర్తి మండలం అమగొండ పాళం గ్రామం మరియు చెల్లింపు పెండింగ్‌లో సమీక్షించారు.ఎలాంటి పెండింగ్లో లేకుండాసత్వరమే పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు.

ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పెనుగొండ ఆనంద్, పుట్టపర్తి సువర్ణ, కదిరి శర్మ,ధర్మవరం మహేష్ ఎన్ హెచ్ ఎ ఐ పిడి బి అశోక్ కుమార్, కే మల్లికార్జునరావు, బి నాగరాజు, గిడ్డయ్య, ల్యాండ్ అక్విజేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

## విస్తృతంగా కార్డెన్ /సెర్చ్ తనిఖీలు ..



ధర్మవరం, మే 27 (అనంత ప్రభ)

ధర్మవరం, డి.ఎస్.పి హేమంత్ కుమార్, గారి పర్యవేక్షణలో , ముదిగుబ్బ సర్కిల్ , నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం సిఐ శ్యామ రావు,ఏఎస్ఐ లోకనాథ్ పోలీసులు , సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అక్రమ మద్యం విక్రయించే వారి నివాసాలతో పాటు అనుమానిత వ్యక్తుల ఇళ్లను రౌడీ షీటర్ లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం

అనుమాన స్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు.

గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని పోలీస్ సిఐ సూచించారు.

## మహానాడుకు తరలి వెళ్లిన యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు






యాడికి, మే 27(అనంత ప్రభ )

కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి మంగళవారం యాడికి మండలం నుండి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పిలుపుమేరకు యాడికి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాదాల అనిల్, పరిమి చరణ్, రవి కుమార్ రెడ్డి, కోడూరు నీలకంఠారెడ్డి, నరసింహ చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తూ టిడిపి ఏర్పడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలకే నందమూరి తారక రామారావు అధికారంలోకి రావడం చారిత్రక విశేషం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ లు తెలుగుదేశం పార్టీని సమర్థవంతంగా నడిపిస్తూ తిరుగులేని శక్తిగా అభివృద్ధి చేశారని, రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు.

## కిషోరి వికాసం బాలిక బంగార భవిష్యత్తుకు పునాది -చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్



ఉరవకొండ,మే 27 (అనంత ప్రభ)

కిషోరి వికాసం బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారత దిశగా ఆమె వేసే అడుగు సమిష్టి కృషితో చేయూతనిద్దామని వజ్రకరూరు మండలం చాబాలా గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులకు సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతులను కిషోరి బాలికలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 11 నుంచి 18 ఏళ్ల బాలికలు చదువుపై దృష్టి పెట్టాలన్నారు. 18 ఏళ్లు నిండకుండా పెళ్లి చేసుకోకూడదని చెప్పారు. 18ఏళ్లలోపు వివాహాలు చేస్తే పోలీస్ స్టేషన్‌లో గానీ, ఐసిడిఎస్ అధికారులకు గానీ సమాచారం అందించాలని సూచించారు. ప్రతి బాలిక తన పూర్తి అంచనాలను తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా అధికారులు చేయూతనివ్వనున్నట్టు వివరించారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రత

## హెచ్ఎంటీవీ విలేఖరి భౌతిక గాయానికి వై. మధుసూదన్ రెడ్డి నివాలి



ఉరవకొండ, మే 26 (అనంతప్రభ:)

ఉరవకొండ నియోజకవర్గం హెచ్ఎంటీవీ జర్నలిస్టుగా పనిచేస్తున్న బోయ నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి,వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

బోయ నాగరాజు నిన్న రాత్రి యాక్సిడెంట్ లో చనిపోయిన విషయం తెలుసుకొని. అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి. విలేకరి భౌతిక గాయానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. జర్నలిస్టుగా విధినిర్వహణలో ఉంటూ ఇంటికి పోతున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు.

## రైతును ఆదుకోండి పంట నష్ట పరిహారం చెల్లించండి



ఉరవకొండ, మే 27 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు మోపిడి సిద్ధప్ప, మాట్లాడుతూ ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన రైతు పి శ్రీనివాసులు కు చెందిన భూమి లో రాకెట్ల గ్రామంలో సర్వే నంబర్ 282-1బి లో 5 ఎకరాల వేరుశెనగ పంట పెట్టుబడికి అప్పు చేసి సాగు చేసారు,పొలానికి సమీపంలో హంద్రీనీవా కాలువ ఉంది.ప్రస్తుతం కాలువ విస్తరణ పనులు జరుగుతున్నందున ఇటీవల కురుస్తున్న వర్షాలకు కాలువలో నీరు చేరడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా సరిగ్గా రైతు శ్రీనివాసులు పొలం వద్దే గండికొట్టి కాలువ నీరు పొలంలోకి వదిలారు.దీని వల్ల సాగుచేసిన 5 ఎకరాల వేరుశెనగ పంట నీట మునిగిపోయి బావి కూడా నీట మునిగింది, 5 లక్షలకు పైగా నష్టం వచ్చింది.పొలం నీటిలోనే ఉంది. రైతుకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి ఇందుకు బాద్యులు అయిన కాంట్రాక్టర్ ,ఇంజినీర్ల పై తగిన చర్యలు తీసుకొని రైతుకు నష్టం పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఉరవకొండ నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు వైఎస్ఆర్సిపి మోపిడి సర్పంచ్ సిద్ధప్ప,డిమాండ్ చేస్తున్నారు

## ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య సమావేశం




శింగనమల, మే 27 (అనంత ప్రభ )

సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెరామాంజనేయులు సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి ధర్మవరం నియోజవర్గం సిపిఐ మధు చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య మాట్లాడుతూ అన్నగారిన వర్గాల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం ఎరుస్తున్నాయని తెలుస్తుంది రాష్ట్రంలో చేతి వృత్తిదారులు వృత్తుల కోల్పోయి దిక్కు దర్శన పరిస్థితిలో ఉన్నారని రాష్ట్రంలో రజక నాయి బ్రాహ్మణ కుమ్మరి కుమ్మరి వడ్రంగి గీత కార్మికులు చేనేత కార్మికులు స్వర్ణకారులు మేదరులు మత్స్యకారులు రకరకాల వృత్తుల మీద ఉన్నవారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం వెంకట్ నారాయణ వెంకటస్వామి వ్యవసాయ కార్మిక సంఘం కుళ్లాయప్ప

## పెద్ద కొట్టాలపల్లి టిడిపి గ్రామ కమిటీ ఇంటింటికి సభ్యత్వ కార్డుల పంపిణీ



ఉరవకొండ, మే 27 (అనంత ప్రభ )

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆదేశాలు మేరకు.మంగళవారం ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం కొటాలపల్లి గ్రామంలోటీడీపీ గ్రామ కమిటీ %+% రవీంద్ర ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్డులు ను ఇంటింటికీ పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్రంలో అభివృద్ధి దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి సంఘం కమిటీలు రద్దు



ఉరవకొండ, మే 27 (అనంత ప్రభ)

దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జిల్లా మండల సంఘం కమిటీలను రద్దు పరిచినట్లు దళిత గిరిజనుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ మంగళవారం ప్రకటించారు.

అలాగే జిల్లా అధికార ప్రతి నిధి సోముశేఖర్ సంఘము నుండి శాశ్వతంగా తొలగిస్తూ నిర్ణయం తీసుకోవడం అయినది.

అలాగే తొందరలో నూతన రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ లు ప్రకటిస్తాం.






## అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేసిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం పార్టీ : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, మే 27 (అనంత ప్రభ )

శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి ఈరోజు కడపలో నిర్వహించిన టీడీపీ మహానాడు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె దళితుల సంక్షేమం కోసం టీడీపీ చేసిన మంచి గురించి వివరించారు. సభ వేదికగా శ్రావణి మాట్లాడుతూ.. ముందుగా ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు మంత్రి నారా లోకేష్ పాటు తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం తెలిపారు. ఎస్సీ సంక్షేమం గురించి మాట్లాడడం తన అదృష్టమన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ దళిత బాంధవుడిగా నిలిస్తే నేడు చంద్రబాబు దళిత సంక్షేమం కోసం 27 పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు.

ప్రతీ దళిత వాడలో సిమెంట్ రోడ్డు వేసి, మంచి నీటి వసతులు కల్పించిన ఘనత యువనేత లోకేష్ దక్కుతుందని శ్రావణి అన్నారు. దళిత రైతుల కోసం భూములు కొనుగోలు చేసి, వారికి భూములను పంచి సమాజంలో గౌరవం తీసుకొచ్చిన ఘనత టీడీపీదే అన్నారు. అణగారిన వర్గాల వారి పిల్లలకు విద్య అందించాలని, సమాజంలో సమాన హక్కులు లభించేలా చేయాలని కలలుగన్న అంబేద్కర్ ఆశయాలను నాడు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేడు చంద్రబాబు విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని శ్రావణి అన్నారు.

దళితులు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలనే ఉద్దేశంతో గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు సబ్ ప్లాన్ రూపంలో రూ. 40 వేల కోట్లను ఖర్చు చేశారన్నారు. అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా 42 సిఫార్సులు అమలు చేశారని, ఎస్సీ రిజర్వేషన్లను 14 నుంచి 15 శాతానికి పెంచారని శ్రావణి గుర్తు చేశారు.

అలాగే లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి , శాసనసభ స్పీకర్‌గా ప్రతిభా భారతి , రాష్ట్రపతిగా కేఆర్ నారయణ్ తొలి దళిత ఆర్థిక మంత్రిగా తమ తాతయ్య అయిన మహేంద్ర నాథ్ , తొలి దళిత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కాకి మాధవ్ రావు నియమించిన ఘనత కూడా టీడీపీదేనని శ్రావణి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

దళితుల కోసం చంద్రబాబు , టీడీపీ ఇంత మేలు చేస్తే జగన్ మోహన్ రెడ్డి మాత్రం పూర్తిగా నిర్వీర్యం చేశారని శ్రావణి విమర్శించారు. దళితులకు సంబంధించిన 27 పథకాలను రద్దు చేశారని, రూ. 28 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు. వైసీపీ పాలనలో దళితులపై దాడులు పెరిగాయని రాజ్య సభలో కేంద్రం తెలియజేసిందని అన్నారు. అందుకే దళిత సమాజం జగన్‌ను చిత్తుగా ఓడించి, చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలిపించుకున్నారని అన్నారు